క్లుప్తంగా

ముగిసిన శతచండీ యాగం

శ్రీశైలం : క్షేత్ర పరిధిలోని పాతాళగంగ రోడ్డులో ఉన్న దస్తగిరి ఆశ్రమంలో లోక కళ్యాణం కోసం 11 రోజుల పాటు నిర్వహించిన శతచండీ, మహా రుద్ర యాగాలు శనివారం పూర్ణాహుతితో ముగిశాయి. ఆశ్రమ పీఠాధిపతి దస్తగిరి స్వామీజీ మాట్లాడుతూ దేశమంతా సుభిక్షంగా ఉండాలని ఈ యాగాలను నిర్వహించామన్నారు.

నేడు ప్రదోష కాలాభిషేకం

మహానంది: మహానందిలో కొలువైన మహానందీశ్వరుడి గర్భాలయం ఎదురుగా ఉన్న నందీశ్వరుడికి ఆదివారం సాయంత్రం 4 గంటలకు ప్రదోషకాలంలో నందీశ్వరాభిషేకం పూజలు నిర్వహిస్తున్నట్లు ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి, వేద పండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర అవధాని తెలిపారు.

ఫారూఖ్‌శుబ్లి సమావేశానికి అనుమతివ్వొద్దు



ఆర్వో సుధారాణికి వినతి పత్రం అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు మోమిన్‌ముస్తఫా

ఆత్మకూరు: మైనార్టీల ఆత్మీయ సమావేశం పేరుతో ఆదివారం శ్రీశైలం మండలం సున్నిపెంటలో టీడీపీ ముసుగులో ఉన్న ఫారూఖ్‌శుబ్లి అనే వ్యక్తి నిర్వహించబోతున్న సమావేశానికి అనుమతి నిరాకరించాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు మోమిన్‌ముస్తఫా ఆర్వో సుధారాణిని కోరారు. శనివారం వినతి పత్రం అందజేశారు. సమావేశానికి అనుమతిస్తే మత విద్వేషా లు రెచ్చగొట్టి గొడవలు సృష్టించే ఆస్కారం ఉందని చెప్పారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే శిల్పా

ఆత్మకూరు: స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం మండలంలోని శ్రీపతిరావుపేట గ్రామానికి చెందిన టీడీపీకి చెందిన జయరాంరెడ్డి, శ్రీనివాస్‌నాయక్, పగులయ్యతో పాటు 10 కుటుంబాలు శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షులు రాజమోహన్‌రెడ్డి, పుల్లారెడ్డి, శంకరయ్య, ధనుంజయుడు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో ఎమ్మెల్యే


పట్టణంలోని ఎంఎం ఫంక్షన్ హాల్‌లో జరిగిన పూల రఫిక్ వలిమా మహోత్సవంలో ఎమ్మెల్యే శిల్పా పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

టీడీపీ, సీపీఎం నుంచి..



వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ, సీపీఎంలకు చెందిన వాల్మీకి సంఘం నాయకులు

పాములపాడు: మండలంలోని లింగాల గ్రామంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామలింగేశ్వరరెడ్డి, విజయసింహారెడ్డి, మండల కార్యదర్శి మధుసూదన్‌రావుల ఆధ్వర్యంలో సీపీఎం నుంచి 10 కుటుంబాలు పార్టీలో చేరాయి. వైఎస్సార్‌సీపీ నాయకులు అంబయ్య ఆధ్వర్యంలో వాల్మీకి సంఘం టీడీపీ, సీపీఎం పార్టీల నుంచి 20 కుటుంబాల వారికి శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్‌లు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.




వైఎస్సార్‌సీపీలో చేరిన సీపీఎం నాయకులు

ఆత్మకూరులో ఎన్నికల ప్రచారం



13వ వార్డులో ప్రచారం చేస్తున్న ఎం.ఎ.రషీద్

ఆత్మకూరు: పట్టణంలోని 13వ వార్డు 69వ బూత్ పరిధిలో శనివారం ఆత్మకూరు మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్ ఆధ్వర్యంలో అబ్జర్వర్ ప్రశ్వంత్‌రెడ్డి ఆరోరోజు శనివారం ప్రచారాన్ని కొనసాగించారు. ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డిని గెలిపించుకుందామని ప్రజలకు వివరించారు. నాయకులు మోమిన్‌వాహీద్, ఖుద్దూస్, రజకులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని 20వ వార్డులో సీనియర్ నాయులు జెడ్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జయకృష్ణ, బాలేశ్వరయ్య, రాఘవ, కిట్టు, శివ పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న జెడ్.శ్రీనివాస్‌రెడ్డి

నేడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

ఆత్మకూరు: మండలంలోని కొత్త రామాపురం గ్రామంలో ఆదివారం ఉదయం 8 గంటలకు, అలాగే 9.30 గంటలకు కొట్టాల చెరువు గ్రామంలో ఆత్మకూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ శ్రేణులు తెలిపారు.

మన తలరాతలు మార్చే ఎన్నికలు

- పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే వైఎస్సార్‌సీపీ మళ్లీ అధికారంలోకి రావాలి
- బుడ్డా.. నన్ను నిందించడం ధర్మమా... న్యాయమా..?
- ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి



వడ్ల రామాపురంలో ఎమ్మెల్యే శిల్పా ప్రచార సభకు భారీ సంఖ్యలో హాజరైన అభిమానులు

ఆత్మకూరు: ప్రస్తుత ఎన్నికలు మన తలరాతలను మార్చే ఎన్నికలని, ప్రజలు ఆలోచించి మంచి చేసే వైఎస్సార్‌సీపీకే ఓటు వేయాలని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే వైఎస్సార్‌సీపీ మళ్లీ అధికారంలోకి రావాలన్నారు. మండలంలోని కురుకుంద, వడ్ల రామాపురం గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచార సభలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని వివిధ కూడళ్ల వద్ద ఆయన మాట్లాడుతూ.. ఈ ఎన్నికలు పేదల అభివృద్ధి కోసం జరుగుతున్న ఎన్నికలన్నారు. టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి తనను ప్రతి సభలో తనను దూషించడం, నిందించడం న్యాయమా... ధర్మమా అని ప్రశ్నించారు. ప్రజలే తీర్పు చెప్పాలన్నారు. ఒక్కరోజు కూడా బుడ్డాను తాను దూషించలేదన్నారు. తాను నామినేషన్ వేసేరోజు ఆత్మకూరు పట్టణంలో ప్రజలు అధికంగా రావొద్దని సూచించినా వేలాది మందిగా తరలివచ్చి బ్రహ్మరథం పట్టారన్నారు. అదేరోజు సాయంత్రం టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి నామినేషన్ వేస్తే ఆయన డబ్బు పంపిణీ చేసిన సభకు ప్రజలు కరువయ్యారన్నారు. దీంతో అసహనానికి గురై ఆ బహిరంగ సభలో 40 నిమిషాల పాటు తనను, తన తనయుడు శిల్పా కార్తీక్‌రెడ్డిని దూషించారన్నారు. సభల్లో తాము అధికారంలోకి వస్తే ఈ హామీలను నెరవేరుస్తానని గొప్పగా చెప్పుకోవాలే తప్ప ఇలా తనను దూషించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు చెప్పే మాటలను ప్రజలు నమ్మవద్దని, గతంలో ఎన్నోమార్లు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశాడని గుర్తు చేశారు.

పల్లెల్లో అభివృద్ధి కనిపించడం లేదా...

గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామ సచివాలయాలు, విలేజ్ క్లినిక్‌లు, రైతు భరోసా కేంద్రాలు, మంచినీటి సదుపాయాలు, సీసీ రోడ్లు ఏర్పాటు చేశామని, నాడు-నేడు కింద పాఠశాలలను అభివృద్ధి చేశామన్నారు. ఇవన్నీ టీడీపీ నాయకులకు కనిపించడం లేదానని ప్రశ్నించారు. ప్రజలు నిర్భయంగా వచ్చే ఎన్నికల్లో అభివృద్ధి, ప్రజల చెంతకు వలంటీర్ల 1వ తేదీన పింఛన్ ఇచ్చే వలంటీర్ల వ్యవస్థ కోసం వైఎస్సార్‌సీపీ పార్టీని గెలిపించాలన్నారు. ఎన్నికల్లో తనకు ఒక ఓటు, ఎంపీ పోచాబ్రహ్మానందరెడ్డికి మరొక ఓటు ఫ్యాను గుర్తుపై వేసి ఆదరించాలన్నారు.

ప్రతిఒక్కరూ నిర్భయంగా ఓటు వేయండి :

రానున్న ఎన్నికల్లో ప్రతిఒక్కరూ నిర్భయంగా, ఎవరికీ భయపడకుండా ధైర్యంగా ఓటుహక్కును వినియోగించుకోవాలని బుడ్డా శేషారెడ్డి పిలుపునిచ్చారు. కురుకుంద, వడ్లరామాపురం గ్రామాలు వైఎస్సార్‌సీపీకి కంచుకోట అని చెప్పారు. గతంలో తాను ఇక్కడ పర్యటించినప్పుడు ప్రజలు తనకు సహకరించారని చెప్పారు. ప్రజలు నిర్భయంగా ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కురుకుంద శంకర్‌రెడ్డి, ఎంపీపీ తిరుపాలమ్మ, మాబాషా, కోట్ల నాగేశ్వర్‌రెడ్డి, డాక్టర్ వెంకటేశ్వర్లు, బందెల మాబు, సలాం, ఎంపీటీసీ కలాం, శేషిరెడ్డి, నాగార్జునరెడ్డి, రాజారెడ్డి, గోవింద్, బాలస్వామియాదవ్, ముత్తుజా, పుల్లారెడ్డి, పుల్లయ్య, శ్రీకాంత్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు రాజమోహన్‌రెడ్డి మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ రమణారెడ్డి, కుందూరు శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పథకం పేదల అభ్యున్నతి కోసమే

- అబద్ధపు హామీలను నమ్మి మోసపోవద్దు
- జగనన్న చెప్పిందే చేస్తాడు...
- రాష్ట్ర శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్



కోల్స్ ఆనందాపురం గ్రామంలో మాట్లాడుతున్న బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, చిత్రంలో దారా సుధీర్

పాములపాడు: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన ప్రతి సంక్షేమ పథకం పేదల అభ్యున్నతి కోసమేనని రాష్ట్ర శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్ అన్నారు. శనివారం మండలంలోని ఇస్కాల, లింగాల, చెలిమిల్ల, మిట్టకందాల, కోల్స్‌ఆనందాపురం, రుద్రవరం, క్రిష్ణారావుపేట, తుమ్మలూరు గ్రామాల్లో కొనసాగిన ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రతి గ్రామంలో పూలతో స్వాగతం పలికారు. సిద్ధార్థరెడ్డి మాట్లాడుతూ అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసేందుకు మూడు కండువాలతో దొంగల మూఠా మీ వద్దకు వస్తున్నారని.. వారిని నమ్మి మోసపోవద్దన్నారు. ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రెట్టింపు చేస్తానని చంద్రబాబు దొంగ మేనిఫెస్టోతో వస్తున్నాడని చెప్పారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నగదు పథకాలను ప్రజలకిస్తే రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో పడుతుందట, అదే చంద్రబాబునాయుడు చేస్తే సింగపూర్ అవుతుందా అని ప్రశ్నించారు. 2019లో 600 అబద్ధపు హామీలతో అధికారం చేపట్టి ఏనాడు మంచి పనులు చేయలేదని విమర్శించారు. ప్రజల సంక్షేమం కోసం పని చేసిన జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రతి ఓటరు రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తు లపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

విప్లవాత్మక మార్పులు

రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ బాగుండాలని విద్య, వైద్యంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బ్రాండ్‌సెట్ చేశారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్ అన్నారు. భవిష్యత్తులో ఉన్నతంగా ఎదిగేందుకు చదువు ఒక్కటే మార్గమని నమ్మి అమ్మ ఒడి, నాడు నేడుతో పాఠశాలల రూపురేఖలు, విద్యాదీవెన, వసతి దీవెన, విదేశీ విద్య పథకాలను అమలు చేశారన్నారు. ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, ఎంపీ పోచాబ్రహ్మానందరెడ్డిని ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

పేదల పక్షపాతి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఆశయంతో పాలన సాగించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి అన్నారు. మోసం చేసే వారిని ప్రజలు క్షమించరని, చంద్రబాబు చెప్పే అబద్ధాపు మాటలు, హామీలను ప్రజలు నమ్మరని తెలిపారు.

అభిమానాన్ని ఓటుగా చూపించాలి

ప్రజలు చూపిస్తున్న ఈ అభిమానాన్ని ఈ నెల 13న పోలింగ్ బూత్‌లలో ఫ్యాన్ గుర్తు పై వేసి చూపించాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకులు చంద్రమౌళి అన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న మంచి పనులకు ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు రామలింగేశ్వరరెడ్డి, సీనియర్ నాయకుడు విజయసింహారెడ్డి, సర్పంచులు మౌలాలి, కోట్ల చంద్రారెడ్డి, చింతల నారాయణ, నాయిని సావిత్రమ్మ, రామస్వామి, వరప్రసాద్, ఎంపీటీసీలు సురేష్, ముర్తుజాబీ, వరలక్ష్మి, హాజీరాబీ, నాయకులు మదుసూదన్‌రావు, చౌడయ్య, నారాయణరెడ్డి, శేషులు, బంగారం, పవన్‌కుమార్ రెడ్డి, చరణ్, అంబయ్య, ప్రభాకర్, జంబులయ్య, మద్దిలేటి, బుడ్డన్నగౌడు, ఉశేన్‌బాషా, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కృషి

- రాయలసీమకు ద్రోహం చేసింది చంద్రబాబే
- ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి
- అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపు



మాట్లాడుతున్న నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి

పగిడ్యాల: నందికొట్కూరు నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వైఎస్సార్‌సీపీ నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి హామీ ఇచ్చారు. శనివారం మండల కేంద్రమైన పగిడ్యాల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పుల్యాల నాగిరెడ్డి ఇంట్లో ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అలాగే సంకిరేణిపల్లె, నెహ్రూనగర్, లక్ష్మాపురం, ప్రాతకోట, ఘనపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయ ఆధారిత నియోజకవర్గమైన నందికొట్కూరులో ఎక్కువ శాతం రైతులు సాగు, తాగునీటి సమస్యలను తన దృష్టికి తెచ్చారని, వాటిని తప్పకుండా ప్రణాళికబద్ధంగా పరిష్కరిస్తామని చెప్పారు. 98 జీఓ సమస్యను కూడా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టిలో ఉందని, ప్రతి ఒక్కరికీ న్యాయం చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. శ్రీశైలం రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన అన్నదాతలు ఆ నీటిని వ్యవసాయానికి ఉపయోగించుకోలేని పరిస్థితి ఉండడం బాధాకరమన్నారు.

ప్రభుత్వ భూములు ప్రైవేటుకు అప్పగించిన ఘనుడు చంద్రబాబు

తంగడంచలోని ప్రభుత్వ భూములు 1500 ఎకరాలలో వెయ్యి ఎకరాలను ప్రైవేట్ కంపెనీలకు అప్పగించి రాయలసీమ రైతులకు ద్రోహం చేసిన ఘనుడు చంద్రబాబునాయుడని ఎంపీ ధ్వజమెత్తారు. ఇంకా పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ నుంచి 40 వేల క్యూసెక్కుల నీరు డ్రా చేసుకునేందుకు దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జీవో ఇస్తే దానిని 25 వేలకు కుదించిన చరిత్రహీనుడు చంద్రబాబు అన్నారు. వరద జలాలు 100 టీఎంసీలను నిల్వ చేసుకుంటేనే రాయలసీమకు తాగు, సాగునీటి అవసరాలు తీరుతాయని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పోతిరెడ్డిపాడును 80 వేల క్యూసెక్కులకు విస్తరింపచేశాడని వివరించారు. తంగడంచలో హైబ్రిడ్ విత్తనాలను తయారు చేసి ప్రపంచ దేశాలకు ఎగుమతి చేస్తామని చంద్రబాబు నాయుడు ప్రభుత్వ నిధులు రూ. 600 కోట్లు మంజూరు చేసి, ప్రారంభోత్సవానికే రూ. 60 కోట్లు ఖర్చు పెట్టి మమా అనిపించి స్థానికులకు ఒక్కరికి కూడా ఉద్యోగాలు కల్పించిన దాఖలాలు లేవన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా దారా సుధీర్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు డాక్టర్ బైరెడ్డి మల్లికార్జున రెడ్డి, సర్పంచ్ పెరుమాళ్ల శేషన్న, ఎంపీటీసీలు పగడం గోపాల్, మిద్దె స్వాములు, నాయకులు భూషిరెడ్డి, భాస్కరరెడ్డి, పల్లె సత్యనారాయణరెడ్డి, బీరవోలు నారాయణరెడ్డి, శివరామిరెడ్డి, రాయపు శ్రీనివాసరెడ్డి, సాంబ, సుధాకర్, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే అవినీతి రహిత పాలన



10వ వార్డులో ప్రచారం చేస్తున్న దారా సుధీర్ సతీమణి డాక్టర్ లతారెడ్డి, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు

నందికొట్కూరు: వైఎస్సార్‌సీపీతోనే అవినీతి రహిత పాలన సాధ్యమని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్ సతీమణి డాక్టర్ లతారెడ్డి, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 10, 26 వార్డుల్లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం వైఎస్ జగనన్న సంక్షేమ పథకాలు లంచం లేకుండా అందించారన్నారు. జగనన్నకు ఓటు వేస్తే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు. ప్రచారంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మన్సూర్, వైఎస్సార్‌సీపీ నాయకులు జబ్బార్, వీఆర్ శ్రీను, డాక్టర్ రఫి, చింత శ్రీను, టైలరు రవి, విజ్జి, కుర్వ శ్రీను, జగన్ రఫి, కోట శ్రీధర్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పండుటాకుల పెద్ద కష్టం



ఆంధ్రప్రగతి బ్యాంక్‌లో పింఛన్ డబ్బుల కోసం వేడుకుంటున్న మహిళ

నందికొట్కూరు: పండుటాకుల పెద్ద కష్టం వచ్చి పడింది. తెలుగు దేశం పార్టీ కుట్రలకు ఇబ్బందులు పడుతున్నారు. పింఛన్ సొమ్ము బ్యాంకు ఖాతాల్లో జమ చేయడంతో నాల్గోవ రోజు కూడా పింఛన్‌దారులు బ్యాంకుల చుట్టూ తిరుగుతూ అవస్థలు పడ్డారు.

వృద్ధాప్యంలో కష్టాలు



నా వయస్సు 75 ఏళ్లు. వలంటీర్ ప్రతి నెలా క్రమం తప్పకుండా ఒటోవ తేదీన ఇంటికి వచ్చి ఫింఛన్లు ఇచ్చేవాడు. చంద్రబాబు నిర్వాకంతో ఈ వయస్సులో బ్యాంక్‌ల చుట్టూ తిరిగాల్సి వస్తోంది. మండుటెండలో ఉదయం నుంచి సాయంత్రం వరకు బ్యాంక్‌ల వద్ద వేచి చూడాలంటే ఇబ్బందిగా ఉంది. ఆకలి, దాహంతో అల్లాడుతున్న పట్టించుకునే నాధుడే లేరు. టీడీపీ ఉద్దేశపూర్వకంగా వలంటీర్లను విధుల నుంచి తప్పించేలా చర్యలకు పాల్పడడం సరికాదు.

– బియ్యాన్‌బీ, నందికొట్కూరు చాకలిపేట

పింఛన్‌దారులపై కక్షకట్టినట్లు ఉంది



గత రెండు నెలల ముందు వరకు ఒటోవ తేదీన వేకుజామున ఇంటికి వచ్చి వలంటీర్ పింఛన్ ఇచ్చేవారు. చంద్రబాబు కుటిల రాజకీయంతో వలంటీర్లను టార్గెట్ చేసి ఫిర్యాదు చేయడంతోనే మా పింఛన్ గత నెల సచివాలయం వద్దకు వెళ్లి తెచ్చుకున్నాం. ఈ నెల బ్యాంక్‌లో వేయడంతో నాలుగు రోజులు బ్యాంకు చుట్టూ తిరిగి తీసుకున్నాం. పింఛన్‌దారులపై కక్షకట్టిన చంద్రబాబుకు గుణపాఠం చెబుతాం.

– రాములమ్మ, నందికొట్కూరు బైరెడ్డి నగర్

ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం



ఆర్యవైశ్యులతో మాట్లాడుతున్న కార్తీక్‌రెడ్డి

వెలుగోడు: ఆర్యవైశ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి తనయుడు, వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు శిల్పా కార్తీక్‌రెడ్డి అన్నారు. శనివారం ఆర్యవైశ్యులను కలిసి వారి మద్దతు కోరారు. కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆర్యవైశ్యులకు వైఎస్సార్ సీపీలో సముచితస్థానం కల్పించామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో రాజకీయంగా ఉన్నత పదవులు కేటాయించామని చెప్పారు. ఆర్యవైశ్యులలోని పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేశామని, త్వరలోనే ఇళ్లు కూడా మంజూరు చేసే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఆర్యవైశ్యులకు అండగా ఉన్న తమను మరోసారి ఆశీర్వదించాలని కార్తీక్‌రెడ్డి కోరారు. అనంతరం కార్తీక్‌రెడ్డిని ఆర్యవైశ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం శిల్పా కార్తీక్‌రెడ్డి పట్టణంలోని ఓ టీ పాయింట్ వద్ద స్థానికులతో కలిసి టీ తాగారు. వారితో మాట కలిపి సమస్యలు తెలుసుకున్నారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని కోరారు. ఎంపీపీ లాలం రమేష్, వాణిజ్య విభాగం ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు బళ్లాని వెంకటసత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



సీతారామాపురంలో అభివాదం చేస్తున్న కార్తీక్‌రెడ్డి

ప్రజల్లో భయం పోయింది

మహానంది: సీతారామాపురంలో టీడీపీ మండల నేత బుడ్డారెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రజలను, ఓటర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని,అయితే ప్రజలు భయాన్ని తొలగించుకుని సంక్షేమ పథకాలు అందాయని చెబుతున్నారని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి తనయుడు, నియోజకవర్గ యువనేత శిల్పా కార్తీక్‌రెడ్డి అన్నారు. సీతారామాపురం గ్రామంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంచి పనులు చేస్తూ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉండే శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డిని, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిలను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు బుడ్డారెడ్డి పెద్దిరెడ్డి, జమాల్‌రెడ్డి, జయనారపురెడ్డి పాల్గొన్నారు.

గిరిజన గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

శ్రీశైలంప్రాజెక్టు: శ్రీశైలం ఐటీడీఏ పరిధిలోని ఎస్.ఆర్.కుంట, బైర్లూటీ, పాణ్యం, ఆళ్లగడ్డ, పాణ్యంలో ఉన్న ఏపీ గిరిజన గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రాజెక్టు అధికారి బి.రవీంద్రారెడ్డి తెలిపారు. నంద్యాల జిల్లా ఎస్ఆర్ కుంటలో ఉన్న ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల, మినీ గురుకుల పాఠశాల(బాలికలు)లో ఒకటో తరగతి నుంచి ఏడో తరగతి వరకు బ్యాక్ లాగ్ ఖాళీలకు ఈ నెల 25వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 9491398955, 9618456663, 9515516300 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. అలాగే బైర్లూటీ పాఠశాల(బాలికలు)లో, పాణ్యంలోని గిరిజన గురుకుల పాఠశాల (బాలురు, బాలికలు), ఆళ్లగడ్డ బాలుర పాఠశాలలో మూడో తరగతి నుంచి 9వ తరగతి వరకు బ్యాక్ లాగ్ సీట్లకు ఎస్టీ విద్యార్థులు ఈ నెల 24వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 7989834662, 7013582204, 810697949 నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

ముమ్మరంగా ఇంటింటి ప్రచారం



సున్నిపెంటలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శిల్పా సోదరి తిలోత్తమరెడ్డి

వెలుగోడు: శ్రీశైలం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డి, నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిలకు మద్దతుగా ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. శనివారం పట్టణంలోని జగనన్న కాలనీలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ గుండ్రెడ్డి రాఘవరెడ్డి, పార్టీ నాయకులు ఆయా గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

పట్టణంలోని ముర్తుజా, మహ్మద్‌హుస్సేన్, ముర్తుజా వలి, ఖాజా తదితరులు గుండ్రెడ్డి రాఘవరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. సర్పంచ్ వేల్పుల జయపాల్, ఎంపీపీ లాలం రమేష్, మండల కార్యదర్శి కే. రామ్మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇలియాస్ ఖాన్, బళ్లాని వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు.



గుండ్రెడ్డి రాఘవరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన ముస్లింలు

శ్రీశైలంప్రాజెక్టు/శ్రీశైలంటెంపుల్: సున్నిపెంటలోని ఖాదర్ హోటల్ ఏరియా, సులేమాన్ సెంటర్, అక్కమ్మ సెంటర్ తదితర ఏరియాలలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి సోదరి తిలోత్తమ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎంఏ.రజాక్ శ్రీశైలంలోని పలు కాలనీల్లో ప్రచారం చేశారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వట్టి వెంకటరెడ్డి, శోభన్, కన్వీనర్లు ముస్తఫా, చిన్నహుస్సేన్, ఖాదర్,టీఎండి.రఫి, ప్రభావతి, పార్వతమ్మ, లక్ష్మీదేవి పాల్గొన్నారు.



గాజులపల్లెలో ప్రచారం చేస్తున్న మధుసూదన్‌రెడ్డి



శ్రీశైలంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

మహానంది: గాజులపల్లెలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత కొండా మధుసూదన్‌రెడ్డి ప్రచారాన్ని నిర్వహించారు. వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షులు మీనిగ నారాయణ, చౌటుపల్లి నరశింహులు పాల్గొన్నారు. బండిఆత్మకూరులో మాజీ ఎంపీపీ వెంకటరామిరెడ్డి, సర్పంచ్ సంధ్య, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కృష్ణ మల్లారెడ్డి, దీప్ కాంతరెడ్డి ప్రచారం నిర్వహించారు.

సాయం చేయండమ్మా...!

- బండిఆత్మకూరు మండలంలో వలంటీర్లకు బుడ్డా శైలజ ఫోన్లు
- రూ.5 వేలతో సంతృప్తిగా ఉన్నామన్న వలంటీర్లు

మహానంది: జగనన్న సైనికులు శ్రీశైలం నియోజకవర్గంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి వెంటే ఉన్నారు. ప్రతిపక్ష నేతలు ఫోన్లు చేసి ఎన్ని మాయమాటలు చెప్పినా మా ఓటు శిల్పా చక్రపాణిరెడ్డికే అంటూ కరాఖండిగా తేల్చి చెబుతున్నారు. టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి సతీమణి బుడ్డా శైలజ వలంటీర్లకు ఫోన్లు చేసి సాయం చేయండంటూ అభ్యర్థిస్తున్నారు....హలో నేను బుడ్డా రాజశేఖర్‌రెడ్డన్న భార్యనమ్మ, శైలజక్కను మాట్లాడుతున్నాను... మీరందరూ తప్పకుండా సాయం చేయండమ్మా.. ఈ సారి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఎమ్మెల్యేగా నిలబడ్డారమ్మా...తప్పకుండా సాయం చేయండి, మీరు, మీ ఇంట్లో వాళ్లందరూ తప్పకుండా సైకిల్ గుర్తుకు ఓటేయండమ్మా అంటూ బండిఆత్మకూరు మండలంలోని వలంటీర్లకు కాల్ చేసి అభ్యర్థిస్తుండటం మండలంలో శనివారం చర్చనీయాంశమైంది. బండిఆత్మకూరులోని వలంటీర్ సుధాకర్, మరికొందరికి కాల్ చేసి ఓట్లు అభ్యర్థించిన కాల్ రికార్డింగ్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. బుడ్డా శైలజ ఫోన్‌లో మాట్లాడుతూ.. వలంటీర్ల వేతనం రూ. ఐదు వేల నుంచి పది వేలు చేస్తాం, మీకు ఇంకా మంచిగా ఉంటుంది అంటూ మాట్లాడారు. పది వేలు ఇస్తాం, ఇంకా బెటర్ ఉద్యోగాలు ఇప్పిస్తాం, ఏం సమస్య వచ్చినా చేస్తాం. మెగా డీఎస్సీ ఇస్తాం, ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. దీనిపై వలంటీర్లు సమాధానమిస్తూ ..మాకు వచ్చే రూ. 5వేలతోనే సంతృప్తిగా ఉన్నాము. ఇప్పుడు బాగుంది అన్నారు. ఇంకా మాకు ఏదైనా కావాలంటే మా శిల్పా చక్రపాణిరెడ్డిని అడుగుతాం అంటూ బదులివ్వడంతో సంతృప్తిగా ఉంటే ఓకేమా, మంచిది అంటూ ముగించారు. గతంలో వలంటీర్లను బుడ్డా రాజశేఖర్‌రెడ్డి దుర్భాషలాడి ఇప్పుడు మళ్లీ వారి కుటుంబ సభ్యులు వలంటీర్లకు కాల్స్ చేసి ఓట్లు అభ్యర్థిస్తుండటం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

పథకాలు అందాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలి



తర్తూరులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ పీఎం నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు

జూపాడుబంగ్లా: పైసా ఖర్చులేకుండా ఇంటివద్దకే ప్రభుత్వ పథకాలు అందాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ శ్రేణులు, నాయకులు ప్రచారం నిర్వహించారు. మండలంలో శనివారం వైస్ ఎంపీపీ కృష్ణారెడ్డి, సీనియర్ నాయకుడు భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ పీఎం నాగిరెడ్డి, ఉపసర్పంచ్ చెన్నారెడ్డి, మండడి సతీష్‌రెడ్డి, దొడ్డా సుధాకర్, ఎల్లారెడ్డి, మద్దికుంట రేణుకమ్మ ఆధ్వర్యంలో మండలంలోని తర్తూరు, మండ్లెం, 80బన్నూరు, పారుమంచాల, తూడిచెర్ల, తరిగోపుల గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పీఎం మహేష్, పుల్లారెడ్డి, వెంకటరెడ్డి, సుంకిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, అయ్యపురెడ్డి, మహేశ్వరరెడ్డి, కృష్ణారెడ్డి, చిన్నకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మిడుతూరులో ప్రచారం



నాగటూరులో ప్రచారం చేస్తున్న నాయకులు

మిడుతూరు: మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ తువ్వా శివరామకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ తువ్వా లోకేశ్వరరెడ్డి మండల కేంద్రమైన మిడుతూరులో బీసీ కాలనీ, కొత్తపేట, దూదేకుల కాలనీ, బస్టాండు కూడలిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు రామ్మోహన్, విజయనాయుడు, డాలు చిట్టిబాబు, రామానాయుడు, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరు రూరల్: మండలంలోని నాగటూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ చెవుల సుజాత వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు సగినాల ఉశేనయ్య, సుజిత్ రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్ మృతి

ఆత్మకూరు: పట్టణంలోని 9వ వార్డు కౌన్సిలర్ సుల్తాన్ తండ్రి, మాజీ వార్డు కౌన్సిలర్ నజీర్‌అహ్మద్ శనివారం ఉదయం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి నజీర్‌అహ్మద్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.